# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 404 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.05.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 4

హైదరాబాద్ భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (కెసిఆర్) ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. సోమాజీగూడ యశోద ఆస్పత్రి వైద్యులు, అధికారులతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు అత్యుత్తమ చికిత్స అందించాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని.. సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సీఎం ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం స్వల్ప అనారోగ్యంతో కేసీఆర్ ఆస్పత్రిలో చేరారు. యశోద వైద్యులు ఆయనకు పలు పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్ వెంట సతీమణి శోభ, కేటీఆర్, హరీశ్‌రావు ఆస్పత్రికి వెళ్లారు.

## మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 4

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కులగణన, బీసీ రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. అనంతరం పీఏసీ సమావేశం జరుగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించనున్నారు. విభేదాలను పరిష్కరించుకోవాలని ఖర్గే సూచించారు.

## మల్లికార్జున్ కార్ గే నేడు సామాజిక న్యాయ సమరభేరి సభ

జై బాపూ-జై భీమ్-జై సంవిధాన్'లో భాగంగా ఎల్బీ స్టేడియంలో
నేతలు, కార్యకర్తలతో సమావేశం కానున్న కాంగ్రెస్ అధ్యక్షుడు
పార్టీ గ్రామ శాఖల అధ్యక్షుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేల వరకు హాజరు
40 వేల మందిపైగా వచ్చే అవకాశం
ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న ఖర్గే
స్వాగతం పలికిన ముఖ్యమంత్రి, మంత్రులు, టీపీసీసీ నేతలు
నేడు పీఏసీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ భేటీలు.. పాల్గొననున్న ఖర్గే

హైదరాబాద్/శంషాబాద్, జూలై 4 సామాజిక న్యాయ సమర భేరి పేరిట టీపీసీసీ తలపెట్టిన సభకు సర్వం సిద్ధమైంది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించనున్న సభకు టీపీసీసీ నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12,500 మందికి పైగా ఉన్న పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని జిల్లాలు, మండల కమిటీల కార్యవర్గ సభ్యులు, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు.. వెరసి మొత్తం 40 వేలమంది పైగా నేతలు, కార్యకర్తలు సభకు హాజరు కానున్నారు. జై బాపూ-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీల అధ్యక్షులకు భవిష్యత్తు కార్యాచరణపై నేరుగా దిశానిర్దేశం చేస్తారు. ఖర్గేతో పాటు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కూడా మాట్లాడనున్నారు. వీరితో పాటు పలువురు గ్రామ, మండల కమిటీల అధ్యక్షులూ ప్రసంగించనున్నారు. సభకు నియోజకవర్గానికి 500 మంది చొప్పున గ్రామ కమిటీల అధ్యక్షులు.. జిల్లా, మండల కార్యవర్గ సభ్యులను తరలించేందుకు ఇన్‌చార్జి మంత్రుల పర్యవేక్షణలో ఏర్పాట్లూ పూర్తయ్యాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ చేరుకున్నారు. ఢిల్లీ నుంచి సాధారణ విమానంలో హైదరాబాద్ వచ్చిన ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొంగులేటి, దామోదర, పొన్నం ప్రభాకర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయంలోని వీవీఐపీ లాంజ్‌లో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి తదితరులతో




సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌కు వచ్చిన ఖర్గే.. రాత్రి అక్కడే బస చేశారు. పలువురు ముఖ్య నాయకులతో ఆయన ముఖాముఖీ సమావేశాలు నిర్వహించారు. ఖర్గే రాక సందర్భంగా శుక్రవారం ఉదయం గాంధీభవన్‌లో రాజకీయ వ్యవహారాల కమిటీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాలు నిర్వహించనున్నారు. ఆయా భేటీల్లోనూ పాల్గొననున్న ఖర్గే.. ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేస్తారు. అనంతరం ఎల్బీ స్టేడియంలో జరిగే సామాజిక న్యాయ సమరభేరి సభలో పాల్గొంటారు.

2ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు సీతక్క, పొన్నం

హైదరాబాద్ సిటీఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సభ ఏర్పాట్లను గురువారం సాయంత్రం మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఏర్పాట్లన్నీ పూర్తి కాగా, సభకు వచ్చేవారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. స్టేడియంలో వేదికకు, ప్రతినిధులకు వేర్వేరుగా ప్రత్యేక షామియనాలు ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినా సభకు ఏమాత్రం ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఎల్బీ స్టేడియం చుట్టూ పలువురు నేతలు భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. సభకు జీహెచ్‌ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల నుంచే దాదాపు 25వేల మంది ప్రతినిధులను తరలించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.






## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సుప్రీంకోర్టు జడ్జీ జస్టిస్ సూర్యకాంత్.



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 4

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఈవో వెంకట్రావ్ ఐఏఎస్ వారి ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు ఆలయ అధికారుల పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు..వేదాశీర్వచనం చేసిన వేద పండితులు స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ ఈఓ వెంకట్రావు

## కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మల్లికార్జున కార్గే ముఖ్యమంత్రి రేవంత్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 4

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గాంధేయవాది, కాంగ్రెస్ సిద్ధాంతమే తన జీవన విధానంగా జీవించిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని లక్డికాపూల్ లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టీ విక్రమార్క, మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హైకోర్టు గ్రూప్-1లో తెలుగు అభ్యర్థులపై వివక్ష అపోహే హైకోర్టులో టీజీపీఎస్సీ వెల్లడి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 4

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను తెలుగు మాధ్యమంలో రాసిన విద్యార్థుల పట్ల వివక్ష చూపారన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని.. అది వట్టి అపోహ మాత్రమే అని టీజీపీఎస్సీ హైకోర్టుకు తెలిపింది. వెనుకబడిన వర్గాలవారు మాత్రమే తెలుగు మాధ్యమంలో పరీక్ష రాస్తారనుకోవడం వాస్తవం కాదని.. ఆంగ్ల మాధ్యమంలో అర్హత సాధించిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలే అని తెలిపింది. ఆంగ్లం ఉన్నతవర్గాల వారికి సంబంధించిన భాష అనుకోవడం పొరపాటు అని తేల్చిచెప్పింది. గ్రూప్-1 మూల్యాంకనం, సెంటర్ల కేటాయింపు, సమాధాన పత్రాలు సరిగా దిద్దలేదనే ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌లపై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం గురువారం విచారణ కొనసాగించింది. టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్ నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. "గ్రామాల్లో సైతం పేద తల్లిదండ్రులు తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమంలోనే చదివించడానికి ఇష్టపడుతున్నారు. ఆంగ్ల మాధ్యమంలో మెయిన్స్ రాసి అర్హత సాధించిన వారిలో ఎక్కువ మంది వెనుకబడిన వర్గాలవారే ఉన్నారు. అంతేతప్ప తెలుగు పట్ల ఎలాంటి వివక్ష లేదు. ప్రస్తుతం అర్హత సాధించిన వారిలో ఆంగ్లంలో రాసిన వారు 89 శాతం ఉండగా తెలుగులో రాసిన వారు దాదాపు 9.9 శాతం ఉన్నారు. ఉర్దూలో కేవలం ఒక్కరే అర్హత సాధించారు. అలాగే కొంతమందిని కావాలనే సెలెక్టివ్‌గా కొన్ని సెంటర్లకు కేటాయించారన్న ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదు. ఎవరు ఏ సెంటర్‌కు వెళ్లాలనేది కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ నిర్ణయిస్తుంది. 18, 19 సెంటర్లలో



12 శాతం మంది అర్హత సాధించారనడం తప్పుడు ఆరోపణ. ఆయా సెంటర్లలో 5 శాతానికి మించి అర్హత సాధించలేదు. అది కూడా అక్కడ ఎక్కువ మంది రాయడం వల్ల ఆ సంఖ్య వచ్చింది. ప్రొవిజనల్ లిస్ట్ పెట్టలేదు అనే ఆరోపణ కూడా సరికాదు. ఏ అభ్యర్థికి ఆ అభ్యర్థి ప్రొవిజనల్ మార్కులు కనిపిస్తాయి. ప్రొవిజనల్ జాబితా కేవలం రీకౌంటింగ్ కోసం మాత్రమే. తుది ఫలితాలు మార్చి 30న ప్రకటించేశాం. ఈ దశలో కోర్టు జోక్యం చేసుకుంటే ఎంపికైన అభ్యర్థులకు పూరించలేని విధంగా నష్టం జరుగుతుంది" అని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. అప్పుడు ధర్మాసనం.. "మూల్యాంకనం చేసే పద్ధతి, అనుసరించాల్సిన 'కీ' కి సంబంధించి ఎవాల్యుయేటర్లకు ఎలాంటి మార్గదర్శకాలు ఇచ్చారు? ఉదాహరణకు తెలంగాణ చరిత్ర తీసుకుంటే ఏయే అంశాలు ప్రస్తావిస్తే ఎంత వెయిటేజీ ఇవ్వాలి అనే నమూనాలో కీ ఉంటుంది కదా?" అని ప్రశ్నించింది. ఆ వివరాలన్నీ సీల్డ్ కవర్‌లో ఇస్తామని.. నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదాపడింది.

## శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీయలేదు

నివాస్ న్యూస్ ప్రతినిధి

గండేపల్లి(కాకినాడ జిల్లా) : తమ హోటల్‌లో ఉన్నది వెంకటేశ్వరస్వామి గుడాయి ఆర్ట్ వర్క్ మాత్రమేనని, ఎలాంటి గుమ్మాలు పెట్టలేదని, కేవలం రెండు అడుగులు మాత్రమే ఉ ఒడే ఈ ఆర్ట్ వర్క్ వీడియోలు, ఫొటోల్లో దూరంగా ఉన్నట్లు కనిపిస్తుందని 'రాయుడి గారి మిలటరీ హోటల్' యజమాని ఏరుకొండ రఘురాం తెలిపారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లిలో 214వ నెంబర్ జాతీయ రహదారిని ఆనుకుని ఆరు నెలల క్రితం ప్రారంభించిన 'రాయుడి గారి మిలటరీ హోటల్'లో తిరుపతి వెంకటేశ్వరస్వామి సెట్ వేశారని ఆరోపిస్తూ బిజెపి చెందిన సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వెంకటేశ్వరస్వామి ముందు నాన్ వెజ్ వంటకాలు వడ్డిస్తూ యాత్రికుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని, వెంకటేశ్వర స్వామిని కించపరుస్తున్నారని ప్రచారం



నిర్వహించారు. ఈ వీడియో ఆధారంగా తిరుపతికి చెందిన జనసేన నేత కిరణ్‌రాయల్ టిటిడికి ఫిర్యాదు చేశారు. క్షమాపణలు చెప్పి 24 గంటల్లో సెట్టింగ్ తొలగించకపోతే దాడి చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హోటల్ యజమాని వివరణ ఇచ్చారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సుప్రీంకోర్టు జడ్జీ జస్టిస్ సూర్యకాంత్.



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఈవో వెంకట్రావ్ ఐఏఎస్ వారి ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు ఆలయ అధికారుల పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు..వేదాశీర్వచనం చేసిన వేద పండితులు స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ ఈఓ వెంకట్రావు

## నేషనల్ మెడికల్ కమిషన్ స్కాం కేసులో కీలక పరిణామం




వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 4

వరంగల్ లోని కొలంబో మెడికల్ కాలేజీ చైర్మన్ పై కేసు నమోదు కాలేజీ చైర్మన్ కొమ్మారెడ్డిపై కేసు నమోదు చేసిన సీబీఐ మెడికల్ కాలేజీ అప్రూవల్స్ కోసం రూ.66 లక్షల లంచం చెల్లించిన చైర్మన్ కొమ్మారెడ్డి తెలుగు రాష్ట్రాల్లోని రెండు కాలేజీలలో అక్రమాల గుర్తింపు విశాఖలోని గాయత్రి మెడికల్ కాలేజీ డైరెక్టర్ వెంకట్, కొలంబో మెడికల్ కాలేజీ చైర్మన్ కొమ్మారెడ్డిపై కేసు నమోదు దేశవ్యాప్తంగా 36 మందిపై కేసులు నమోదు చేసిన సీబీఐ నిందితుల్లో కేంద్ర ఆరోగ్యశాఖకు చెందిన ఆరుగురు అధికారులు.

## మాకు మంత్రి పదవి ఇవ్వండి సార్ ప్లీజ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

మల్లికార్జున్ ఖర్గేకి పోటాపోటీ నివేదికలు అందించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఖర్గేను కలిసి తమ అభ్యర్థనలు వినిపించిన ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, బాలు నాయక్, రామ్మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి అత్యధిక జనాభా ఉన్న హైదరాబాద్ - రంగారెడ్డి జిల్లాలో మంత్రి లేకపోవడం ఇదే మొదటిసారని తెలిపిన మల్‌రెడ్డి రంగారెడ్డి బంజారాల్లో 80% మంది కాంగ్రెస్ కి మద్దతుగా నిలిచారని, అయినా తనకు మంత్రి పదవి ఇవ్వలేదని బాలు నాయక్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వారిలో మంత్రి పదవి లేనిది తానొక్కడికే అని తెలిపిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ సీనియర్‌గా తనకు అవకాశం ఇవ్వాలని సుదర్శన్ రెడ్డి నివేదికలు అందజేయగా, ఎవరికీ ఎలాంటి హామీ ఇవ్వకుండా అందరి అభ్యర్థనలను విన్న మల్లికార్జున్ ఖర్గే.

## కెజిబివిలో ఫుడ్‌పాయిజన్

సోమందేపల్లి (శ్రీ సత్యసాయి జిల్లా) : శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల పరిధిలోని పాపరెడ్డిపల్లి కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ జరగడంతో 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. గురువారం రాత్రి అన్నం, సాంబారు, రసం తిన్న అనంతరం విద్యార్థినులు వాంతులు, విరోచనాలకు గురయ్యారు. కొందరు జ్వరం బారిన పడ్డారు. ఈ విషయాన్ని వెంటనే పాఠశాల సిబ్బంది సోమందేపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులకు తెలియజేశారు. వైద్య సిబ్బంది పాఠశాలకు వచ్చి విద్యార్థినులకు చికిత్స అందజేశారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదమూ లేదని వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో జిల్లా విద్యాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే హాస్టల్‌కు చేరుకొని తనిఖీలు చేపట్టారు.

టిడిపి.. వైసిపి ఘర్షణ

విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలియడంతో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పాఠశాలకు వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సమయంలో మంత్రి సవిత అక్కడికి వస్తున్నట్లు సమాచారం రావడంతో అధికారులు ఉషశ్రీచరణ్‌ను పాఠశాల నుంచి వెళ్లిపోవాలని కోరారు. తానెందుకు వెళ్లాలంటూ ఉషశ్రీచరణ్ పోలీసులు, అధికారులతో వాదించారు. ఇదే సమయంలో అక్కడున్న టిడిపి నాయకులు ఉషశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో వైసిపి నాయకులు మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు కలుగజేసుకుని అక్కడున్న వారందరిని పాఠశాల ఆవరణం నుంచి బయటకు పంపారు.

## గొప్ప మనసు చాటిన ప్రభాస్ఫిష్ వెంకట్ కు సాయం




హైదరాబాద్, జూలై 04

ఫిష్ వెంకట్ కూతురికి కాల్ చేసిన ప్రభాస్ అసిస్టెంట్ కిడ్నీ ఆపరేషన్ కు అయ్యే రూ.50 లక్షల ఖర్చు ప్రభాస్ చూసుకుంటాడాని తెలిపిన అసిస్టెంట్

## ఒకే రాష్ట్రంలో రెండు బోర్డులు అవసరమా





హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 4

ఇంటర్ బోర్డును పాఠశాల విద్యలో విలీనంచేయండి రాష్ట్ర విద్యాశాఖకు కేంద్ర విద్యాశాఖ ఆదేశం రాష్ట్రంలో 1-12 తరగతుల వరకు రెండు బోర్డులు అవసరమా..? పదో తరగతికి ఒక బోర్డు, ఇంటర్‌లో మరో బోర్డు ఉండటమేంటీ..? అంటూ కేంద్ర విద్యాశాఖ రాష్ట్ర విద్యాశాఖ అధికారులను ప్రశ్నించింది. ఒకే కరిక్యులం, ఒకే సిలబస్, ఒకే పరీక్షావిధానం ఉండాలన్న ది కేంద్రం నిర్ణయంగా కనిపిస్తున్నది. ఇటీవల ఢిల్లీలో కేంద్రవిద్యాశాఖ అన్ని రాష్ట్రాల విద్యాశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించగా, పాఠశాల విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో రెండు బోర్డులుండటంపై కేంద్రం అసంతృప్తి వ్యక్తంచేసింది. రెండుబోర్డులను విలీనం చేయాలని సూచించగా, రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్టు తెలిసింది. రాష్ట్రంలో పదో తరగతి వరకు పాఠశాల విద్య, 11, 12 తరగతులను ఇంటర్‌బోర్డు నిర్వహిస్తున్నాయి. 8 రాష్ట్రా ల్లో ఒకలా.. సీబీఎస్ఈ సహా 21 రాష్ట్రా ల్లో మరోలా ఉండటంతో, 8 రాష్ట్రాలను కేంద్రం దారికి తెచ్చుకునే పనిలో పడింది. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఇంటర్నల్స్ రద్దు చేయడంపై కేంద్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. 100 మార్కులకు పరీక్షలను ఎలా నిర్వహిస్తారని నిలదీసింది. వొకేషనల్ కోర్సులకు సర్టిఫికెట్లు ఇస్తున్న తీరు సవ్యంగా లేదని కేంద్ర విద్యాశాఖ చెప్పినట్టు సమాచారం.

ఇంటర్ విలీనం తప్పదా

తాజా పరిస్థితులు చూస్తుంటే ఇంటర్‌బోర్డును పాఠశాల విద్యలో విలీనం చేయడం ఖాయంగా కనిపిస్తున్నది. బుధవారం విద్యాశాఖపై రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలోనూ ఇదే విషయంపై తీవ్ర చర్చ జరిగింది. 9-12 తరగతులు ఒకే దగ్గర నిర్వహించడంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం విద్యాశాఖ ఆదేశాల తర్వాతే సీఎం సమీక్షించడం, విలీనానికే రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందన్న చర్చ నడుస్తున్నది.

## సచివాలయంరెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 4

భూ సమస్యల పరిష్కారం కోసం ఏడాది కాలంలో తీసుకున్న చర్యలపై సమీక్ష. భూ వివాదాల పరిష్కారంపై ఇప్పటికే పలుమార్లు మంత్రివర్గంలో ప్రశ్నించిన సీఎం.. భూ సమస్యల పరిష్కారం, సులభతర సేవలు కీలకమని భావిస్తున్న ప్రభుత్వం.. మండల స్థాయిలోనే వేల సంఖ్యలో తహసీల్దార్ కార్యాలయాల్లో పేరుకుపోయిన ప్రజల అర్జీలు.. రెవెన్యూ సేవల సులభతరానికి విస్తృతంగా సాంకేతికత వినియోగంపైనా ప్రభుత్వం దృష్టి.. ఏడాదిలో భూ సమస్యలు పరిష్కారం చేస్తానని ఇప్పటికే మహానాడులో ప్రకటించిన సీఎం. రెవెన్యూ సమస్యలపై నేటి సమీక్షలో కీలక ఆదేశాలు, నిర్ణయాలు తీసుకోనున్న సీఎం..

## గోల్డ్ మెడల్ సాధించిన కృష్ణ.ఎస్ఐ,



నివాస్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0..కృష్ణ మండల. ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్ఎం నవీద్ సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించిన జోగులాంబ జోన్-7 జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు సమావేశంలో డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. స్నైపర్ డాగ్స్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ రవి ట్రాకింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. వీరిని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అభినందించారు

## వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపాలిటీ రెండోవ డివిజన్ కు నూతన ట్రాక్టర్ ను పూజ చేసి ఓపెనింగ్ చేసిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్....

వరంగల్ జిల్లా జూన్ 4 నివాస్ న్యూస్ ప్రతినిధి:- వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపాలిటీ రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ సంబంధించిన నూతన ట్రాక్టర్ ను పూజలు నిర్వహిస్తున్నటువంటి రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవినాయక్ మరియు మున్సిపల్ సిబ్బంది గత కొన్నిసార్లు డివిజన్లోని చెత్త సమస్యల గురించి కమిషనర్ కి మరియు మేయర్ కి మరియు డిఎంహెచ్ఓ కి విన్నపించడం జరిగింది కమిషనర్ మేయర్ డి ఎం హెచ్ ఓ సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది రెండోవ డివిజన్ కార్పోరేటర్ లావుడియా రవి నాయక్....



## గిరిజన కోచింగ్ సెంటర్ తరలించాలి.ప్రిన్సిపాల్ కి వినతిపత్రం అందజేసిన గిరిజన , విద్యార్థి సంఘాల నాయకులు....

హనుమకొండ జిల్లా జూలై 4 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హన్మకొండ: బాలసముద్రంలోని నిర్వహిస్తున్న గిరిజన శాఖ కోచింగ్ సెంటర్ వేరే చోట తరలించి, గిరిజన బాలుర (బి) హాస్టల్ ఏర్పాటు చేయాలని గిరిజన, విద్యార్థి సంఘాల నాయకులు కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ లింగాల శ్రీరాములు కి వినతిపత్రం అందజేశామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ హన్మకొండ నియోజకవర్గంలోని బాలసముద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహానికి గత ఏడాదిలో వర్ధన్నపేట నియోజకవర్గంలో అరెపల్లికి తరలించడంతో హన్మకొండ నియోజకవర్గంలో ఎస్టీ బాలుర హాస్టల్ లేకపోవడంతో ఎస్టీ విద్యార్థులకు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే గిరిజన శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం దుర్మార్గం అని అన్నారు . అదే విధంగా అశోకకాలనీ లోని ఉన్నటువంటి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్లో గిరిజన కోచింగ్ సెంటర్ అభ్యర్థులను రాత్రి సమయంలో పంపడంతో మిగతా కాలేజి హాస్టల్ విద్యార్థులకు సరిపడడం లేదన్నారు. హాస్టల్లో కొత్తగా చేరే విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం లేదని, దీంతో కళాశాల హాస్టల్లో 4 రూంలు కోచింగ్ సెంటర్ అభ్యర్థులు వాడుకోవడంతో కాలేజీ హాస్టల్ విద్యార్థులకు ఉండడానికి వెసులుబాటు లేక ఇరుకు గదులలో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఆధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గిరిజన కోచింగ్ సెంటర్ భట్టుపల్లి



కానీ చింతగట్టు లో ఖాళీగా ఉన్నటువంటి గిరిజన భవనంలో గిరిజన కోచింగ్ సెంటర్ నిర్వహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పీఓ కి కోరడం జరుగుతుందని తెలిపారు. హన్మకొండ నగరంలోని ఎస్టీ బి హాస్టల్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే, గిరిజన శాఖ మంత్రి ని కలుస్తామని వారు అన్నారు. బాలసముద్రం నుండి గిరిజన కోచింగ్ సెంటర్ తరలించే వరకు విద్యార్థులను సమీకరించి దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్, డియస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గిరిజన సంఘం బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, సేవాలాల్ సేనా సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా సమ్మెలాల్ తదితరులు పాల్గొన్నారు.....

## సేవాలాల్ మహా రాజ్ నిర్మాణ గుడిని సందర్శించినా ఎన్ హెచ్ పి ఎస్ నంగారభేరి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు సునీల్ నాయక్...




వరంగల్ జిల్లా జూలై 4 నివాస్ న్యూస్ ప్రతినిధి:- వరంగల్ జిల్లా నెక్కో0డా మండలం లో గొట్ట కుంట శివారులో గుడి నిర్మాణ పనులు పూర్తి చేయాలని దీనికి సంబంధించిన విషయాలు రాజకీయ నాయకులకు, ప్రజా సంఘాల నాయకులకు, కుల సంఘాల నాయకుల తో చర్చించి వారి యొక్క అనుభవాలను సేకరించి, భవిష్యత్తులో తెలంగాణ లోనే అతి పెద్ద గుడి నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మాలోతూ.వెంకన్న ఆధ్వర్యంలో బోరు, గుడి నిర్మాణం ప్రాంగణం 10 ఎకరాల్లో చేయడం గొప్ప విషయం అని చెప్పారు. యాదగిరి నరసింహా స్వామి మందిరం లెక్క సేవా లాల్ మందిరం నిర్మిస్తున్న మనీ చెప్పడం జరిగింది. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం మరియు జాతి పెద్దలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సేవా లాల్ మందిరం రాబోయే రోజుల్లో లంబాడీ పుణ్య మందిరం అవుతుంది అని అన్నారు....

## భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ అంశాల పైనిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టరు మను చౌదరి హాజరైనారు.......






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 04 నివాస్ న్యూస్ ప్రతినిధి: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ పెండింగులను త్వరితగతిన పరిష్కరించాలని, అవసరమైన చోట మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ అంశాల పై నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టరు మను చౌదరి హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మండలాల, మున్సిపాలిటిల వారిగా భూభారతి, రేషన్ కార్డులు, ఎల్‌ఆర్‌ఎస్ పెండింగ్ కు గల కారణాలను తహసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలకు సంబంధించిన కోర్టు కేసులను, లిటిగేషన్ లో ఉన్న ప్రభుత్వ భూముల ఫిజికల్ పొజిషన్ పరిశీలించి తన దృష్టికి తీసుకురావాలని కలెక్టరు సూచించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను తిరస్కరించేందుకు గల కారణాలను తెలుపుతూ నివేదికలు పంపాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడాలని తహసీల్దార్లను కలెక్టరు ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కువగా పెండింగ్ ఉన్నరేషన్ కార్డుల గురించి కలెక్టర్ ఆరా తీసారు. త్వరితగతిన రేషన్ కార్డులు పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేయాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహిస్తూ ఎల్ ఆర్ ఎస్ కట్టిన వారికి ప్రొసిడింగ్స్ అందించాలని, అవసరమైన వాటికి క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మకంగా ఉన్న దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తనకు అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కూడా చాలా వరకు పెండింగ్ లో ఉన్నవని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్లను, మున్సిపల్ ఆఫీసర్లను ఆదేశించారు. మండలాల, మున్సిపాలిటిల వారిగా తహసీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు సమస్యలను పరిష్కరించేందుకు తగు సలహాలను సూచనలను కలెక్టరు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్లు,మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 12 90 కోట్ల తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 4

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజక వర్గం నరసింహపురంలో రూ. 1290 కోట్ల విలువైన తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన సందర్భంగా హార్దిక స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా అధికారులు, జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు

# అమరావతి ఓఆర్ఆర్ వెడల్పు పెంపునకు కేంద్రం గ్రీన్ సిగ్నల్.



అమరావతి నివాస్ న్యూస్ జూలై 4

అమరావతి ఓఆర్ఆర్ వెడల్పు 70 మీటర్లకు బదులు 140 మీటర్లు మూలపేట నుంచి విశాఖకు గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ జాతీయ రహదారి. విశాఖలో ఒకే ప్రాజెక్టుగా మెట్రో, జాతీయ రహదారి విశాఖలో 12 జంక్షన్ల మీదుగా ఎలివేటెడ్ కారిడార్లు మార్చిలో గడ్కరీ, చంద్రబాబు భేటీ నిర్ణయాలు అధికారికంగా వెల్లడి.

# రాజాసింగ్ పై అనర్హత వేటు వేసేందుకు సిద్ధమైన బీజేపీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

పార్టీ ప్రముఖులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ పట్ల బీజేపీ సీరియస్ రాష్ట్ర అధ్యక్ష్య పదవికి పోటీచేసేందుకు నామినేషన్ పత్రం ఇచ్చినా, అతను నామినేషన్ దాఖలు చేయకుండా పార్టీపై తీవ్ర విమర్శలు చేసినందుకు రాజాసింగ్ పట్ల సీరియస్‌గా ఉన్న బీజేపీ హైకమాండ్ రాజాసింగ్ రాజీనామాను ఆమోదిస్తూ, అతనిపై ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు లేఖ రాసేందుకు సిద్ధమైన రాష్ట్ర బీజేపీ నాయకత్వం.


# అల్లు అరవిందని ప్రశ్నించిన ఈడీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ బ్యాంక్ స్కామ్‌లో అల్లు అరవిందని విచారించిన ఈడీ సుమారు మూడు గంటల పాటు కొనసాగిన విచారణ రామకృష్ణ బ్యాంకులో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి.. అల్లు అరవింద్‌కు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో విచారణ వచ్చే వారం మరోసారి విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ.

# ఈ నెల 5న జాతీయ లోక్ అదాలత్



HIGH COURT LEGAL SERVICES COMMITTEE
HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI,
HIGH COURT BUILDINGS, NELAPADU, GUNTUR DISTRICT

ROC No.46/HCLSC/2024 Date: 30-04-2025.

NOTIFICATION


The National Lok Adalat Scheduled on 10.05.2025 is postponed to 05.07.2025.

SECRETARY,
APHCLSC.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 4

ఈ నెల 5న రాష్ట్రంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి హిమబిందు తెలిపారు. ఇందులో ఆస్తి, సివిల్ తగాదాలు, చెకౌబౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. మధ్యవర్తిత్వంలో కేసుల పరిష్కారం చేస్తామన్నారు. జూలై 1 నుంచి 90 రోజుల పాటు దేశవ్యాప్తంగా ప్రత్యేక క్యాంపెయిన్ కొనసాగుతుందని పేర్కొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో డిప్లమో కోర్సు ప్రవేశ దరఖాస్తు స్వీకరణ



SRI VENKATESWARA VETERINARY UNIVERSITY
ADMINISTRATIVE OFFICE, Dr. Y.S.R. BHAVAN, TIRUPATI - 517502, ANDHRA PRADESH, (INDIA)

Dr. P. Ravi Kumar M.V.Sc, Ph.D.
REGISTRAR

Mobile : 99890 51541 (O)
Phone : 0877 - 2248894 (O)
Pabx : 0877 - 2248155 (Ext.) 201
Email : registrarsvvutpt@yahoo.in

Adv.No.01/Acad-1/2025 Dated: 01-07-2025

పత్రికా ప్రకటన

10వ తరగతి విద్యార్హత ఆధారంగా 2025-2026 విద్యాసంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రెండు (2) సంవత్సరాల యానిమల్ హస్బెండరీ డిప్లొమా కోర్సు (ప్రభుత్వ మరియు అనుబంధ) పాలిటెక్నిక్‌లలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్ ద్వారా ది.02-07-2025 నుండి 07-07-2025 వరకు పొడిగించడమైనది. బోధనా మాధ్యమం ఆంగ్లం. విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.svvu.edu.in లో సమాచార బులెటిన్ మరియు దరఖాస్తు అందుబాటులో ఉన్నాయి.

రిజిస్ట్రార్
REGISTRAR
S. V. VETERINARY UNIVERSITY
TIRUPATI-517 502

తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూలై 4

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో 2 సంవత్సరాల యానిమల్ హస్బెండరీ డిప్లమో కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 7 వరకు పొడగింపు.


# కొణిజేటి రోశయ్య విగ్రహ విష్కరణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య జన్మదిన సందర్భంగా హైదరాబాద్ లక్డి కపూర్ లో విగ్రహానికి ఆవిష్కరించిన అధ్యక్షుడు కర్గే సీఎం రేవంత్

# ప్యాంట్ జేబులో పేలిన ఫోన్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4


ప్యాంట్ జేబులో పెట్టుకున్న కొద్దిసేపటికే మొబైల్ ఫోన్ పేలిన ఘటనలో శ్రీనివాస్ అనే పెయింటర్ తీవ్రంగా గాయపడ్డారు. రాజేంద్రనగర్ అత్తాపూర్ లో జరిగిన ఈ ఉదంతంలో తొడ కాలి తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# అధికారికంగా రోశయ్య జయంతి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

## నేడు హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహావిష్కరణ

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన 92వ జయంతి. తమ ప్రభుత్వం ఆయనకు అరుదైన గౌరవం కల్పించిందని పేర్కొన్నారు. రోశయ్య జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హొదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని గురువారం తెలిపారు. ఆయన 50 ఏళ్ల క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉన్నా.. వివాద రహితుడిగా పేరు పొందారని సీఎం పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా రోశయ్య సేవలు అందించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కాగా, 450 కిలోల రోశయ్య విగ్రహాన్ని లక్డీకాపూల్ చౌరస్తాలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు మెట్రో రైల్వే స్టేషన్ సమీపాన పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారు. ఈ నేపథ్యంలో ఆయన విగ్రహావిష్కరణ ఏర్పాట్లను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితర



అధికారులు సమీక్షించారు. రోశయ్య ఆయన విగ్రహం ఏర్పాటుకు సీఎం రేవంత్ చొరవ చూపడంపై డాక్టర్ కొణిజేటి రోశయ్య స్మారక వేదిక హర్షం వ్యక్తం చేసింది. వేదిక సభ్యులు కామిశెట్టి అనిల్ కుమార్, ఫెడరేషన్ ఆఫ్ అవొపాస్ జాతీయ అధ్యక్షుడు సీఏ బెల్ది గురువారం రోశయ్య నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలోనే ఆయన విగ్రహం తయారు చేయడంతోపాటు ఆవిష్కరిస్తున్నందుకు వైశ్యులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం -కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి





బొల్లారం: జులై 4 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

బొల్లారం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలో బీహార్ రాష్ట్రానికి చెందిన గోవింద్ మిశ్రా అనే కార్మికుడు గత 20 సంవత్సరాలుగా బొల్లారంలో జీవిస్తున్నాడు. ఇతడు గురువారం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. నిన్న రాత్రి కాలనీవాసులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి బీహార్ కు చెందిన గోవింద్ మిశ్రా అనే కార్మికుడు చనిపోయాడు సార్ కాబట్టి ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెళ్లి అతని మృత దేహాన్ని చూసి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని ముగ్గురు పిల్లలు చూసి చలించి ఆ కుటుంబానికి అంత్యక్రియల కోసం, అలాగే మీ పిల్లలు చదువుకున్నప్పుడు ఏదైనా సాయం చేస్తా అని చెప్పడం జరిగింది. తనవంతుగా పదివేల రూపాయలు అందించారు. అనంతరం కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ చెప్పగానే వచ్చి మీరు పేద కుటుంబాన్ని ఆదుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక మనిషి కష్టాలు ఉన్నప్పుడు ఇంకో మనిషి ఆదుకోవాలని మా నాన్నగారు ఎప్పుడూ చెప్పేవారు అన్నారు. కార్మిక సోదరులందరికీ నాకు విన్నపం దయచేసి మీకు ,మీ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ ఉండాలని సూచించారు.

చనిపోయిన తర్వాత భార్య పిల్లలు అనాథలుగా కాకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ చేసుకొని కుటుంబానికి మేలు జరిగేలా చూడాలని అందరికి చేతులు జోడించి అభ్యర్థిస్తున్నట్లు ఆనంద్ కృష్ణారెడ్డి చెప్పారు.

# సిగాచి పరిశ్రమ వాడలో జరిగిన ప్రమాదంపై న్యాయ విచారణ జరిపించాలి






పటాన్ చేరు: జులై 4 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

పాశమైలారం పారిశ్రామిక వాడలో గత నాలుగు రోజుల క్రితం జరిగిన సిగచి పరిశ్రమలో డ్రాయర్ పేలిన ఘటనను శుక్రవారం నాడు సిపిఐ రాష్ట్ర బృందం పరిశీలించి అనంతరం పటాన్చెరులోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి పరామర్శించడం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి ఘటన జరగడం బాధాకరం మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి దుర్ఘటన జరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పదుల సంఖ్యలో కార్మికులు ప్రాణాలు పోయాయి అన్నారు. కంపెనీ యాజమాన్యం కోటి రూపాయల ఎక్స్గ్రేషియర్ చేయడానికి అభినందిస్తున్నామన్నారు. ఈ దుర్ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని ముందుముందు ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు. ఇప్పటివరకు ఇలాంటి ఎన్ని ఘటనలు జరిగినా తూతూ మంత్రంగానే ప్రభుత్వాలు పనిచేయడం దారుణం అన్నారు. పూర్తిగా అధికారుల వైఫల్యం కారణంగానే ఇలాంటి ఘటనలు ఈ ఘటనకు కారకులైన వారిని వెంటనే న్యాయ విచారణ జరిపించి బాధ్యులను ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా బాధ్యులు ఈటి నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద పవన్ జిల్లా నాయకులు ప్రకాష్ రావు ఆనంద్ దత్తు రెడ్డి రెహ్మాన్ అశోక్, మెహబూబ్ ,మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీకి ఎంపీడీవోలు ససేమిరా

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

పార్లమెంట్ ఎన్నికలకు ముందు 399 మంది బదిలీ తిరిగి బదిలీకి 200 మంది ఎదురుచూపు అందరినీ బదిలీ చేయాలి: ఎంపీడీవోల సంఘం రాష్ట్రవ్యాప్తంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో) బదిలీలకు బ్రేక్ పడింది. ఇప్పుడున్న చోటు నుంచి కదలబోమని చాలామంది ఎంపీడీవోలు భీష్మించడంతో బదిలీల్లో ప్రతిష్ఠంభన నెలకొన్నది. గత ఏడాది జూన్‌లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 399 మంది ఎంపీడీవోలను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. ఎన్నికలు ముగిసిన తర్వా త మళ్లీ పూర్వస్థానాలకు బదిలీ చేయాల్సి ఉన్నది. తహసీల్దార్లను యథాస్థానాలకు బదిలీ చేశారు కానీ, ఏడాది దాటినా ఎంపీడీవోలను మాత్రం ప్రభుత్వం బదిలీ చేయలేదు. దీంతో తెలంగాణ ఎంపీడీవో ల సంఘం నేతలు బదిలీల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి సీతక్క ఆదేశంతో బదిలీ దరఖాస్తుల అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

కేవలం 60 మందే దరఖాస్తు

బదిలీ అయిన 399 మంది ఎంపీడీవోల్లో 40 మంది వరకు ఉద్యోగ విరమణ పొందారు. మరో 36 మంది స్పౌజ్ కోటాలో స్థానచలనం పొందారు. మిగిలిన 200 మందికిపైగా బదిలీ కోసం ఎదురుచూస్తున్నారు. ఏ జిల్లాకైనా వెళ్లడానికి సిద్ధమని 60 మంది దరఖాస్తు చేసుకున్నారు. మిగతా 100-150 మంది వరకు డైలమాలో ఉన్నారు.

# ప్రపంచ పోలీస్ క్రీడల్లో టిటిడి విజిలెన్స్ అద్భుత విజయం

తిరుమల : అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్, ఫైర్ గేమ్స్ - 2025 పోటీల్లో టిటిడి సెక్యూరిటీ విజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు అద్భుత విజయాలు సాధించి జాతీయ మువ్వెన్నల పతాకాన్ని రెపరెపలాడించారు. 45 సంవత్సరాలు పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో టిటిడి విజిఒ ఎ సురేంద్ర స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో విజిఒ ఎన్‌టివి రామ్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు,టిటిడి ఇఒ జె శ్యామలరావు విజేతలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా80 దేశాలపోలీస్,ఫైర్ విభాగాల నుంచి తొమ్మిది వేల మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ ద్వైవార్షిక పోటీల్లో టిటిడి అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని, టిటిడికి ఇది ఒక గొప్ప గౌరవంగా నిలిచిందని కొనియాడారు.

# నాగరికత పెరుగుతున్నా మహిళల పట్ల వివక్ష


**సమస్యను ఆదిలోనే గుర్తిస్తే సమానత్వం సాధ్యం**
**హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్**




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

నాగరికత పెరుగుతున్నప్పటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతున్నదని హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల పట్ల ఎకడ వివక్ష ఉందో ఆదిలోనే గుర్తించి దానిని రూపుమాపినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు. జెండర్ సెన్సిటైజేషన్ అండ్ ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు హైకోర్టు బార్ అసోసియేషన్ గురువారం బహుమతులను ప్రదానం చేసింది. హాజరైన జస్టిస్ సుజయ్‌పాల్ ప్రసంగిస్తూ.. పురాణాల్లో మహిళలను పూజించిన చోట దేవతలు ఉంటారన్నది ఆచరణలో ఉండి ఉంటే మహిళల రక్షణ కోసం సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వడం, లోక్‌సభ చట్టాలు చేయడం అవసరమై ఉండేది కాదని అన్నారు. దేశంలోని పలు కింది కోర్టుల్లో మహిళలు 50 నుంచి 60% వరకు ఉన్నారని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో 70 శాతానికి చేరారని తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని కోర్టుల్లో 33% రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇప్పుడు అక్కడ పురుషులకు రిజర్వేషన్లు కల్పించాలనే పరిస్థితులు వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్, జస్టిస్ జే శ్రీనివాసరావు, జస్టిస్ టీ మాధవీదేవి, జస్టిస్ జువ్వాడి శ్రీదేవి, బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ పాల్గొన్నారు.

# తిరుమలలో ఏనుగుల బీభత్సం!



తిరుమల నివాస్ న్యూస్ జూలై 4

తిరుపతికి వెళ్లే ఘాట్ రోడ్డులో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. రాత్రి రహదారిపైకి గుంపుగా వచ్చిన గజరాజులు వాహనదారులను భయాందోళనకు గురిచేశాయి. దీంతో ప్రయాణికులు వెంటనే టీటీడీ అటవీశాఖకు సమాచారం అందించగా అక్కడికి వచ్చిన సిబ్బంది పెద్ద శబ్దాలు చేస్తూ ఏనుగుల గుంపును తిరిగి అటవీప్రాంతంలోకి తరిమికొట్టారు.

# సిగాచి ఘటనలో 9 మంది ఆచూకీ లభించలేదు'




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

సిగాచి ఘటనలో ఇంకా 9 మంది ఆచూకీ లభించలేదని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 38 మంది మృతిచెందారని తెలిపారు. ఇప్పటివరకు 31 మందిమృతదేహాలను గుర్తించామని, ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారన్నారు. 12 మంది కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు. ప్రస్తుతం 23 మంది చికిత్స పొందుతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఖర్గే తెలంగాణ టూర్ నేపథ్యంలో ఫ్లెక్సీల కలకలం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

దేశంలో రాజ్యాంగ పరిరక్షణే మా ధ్యేయం అంటూ వెలిసిన ఫ్లెక్సీలు ఇటీవల కాలంలో తెలంగాణలో జరిగిన సంఘటనలను ఫ్లెక్సీల్లో పొందుపరిచిన గుర్తు తెలియని వ్యక్తులు.

# తెలంగాణకు రాజ్నాథ్ సింగ్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ నేడు తెలంగాణకు రానున్నారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో జరిగే అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం, గిరిజనహక్కులు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి చరిత్రను గుర్తుచేసేందుకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

# బ్రిటిష్ వారికి సింహ స్వప్నంగా నిలిచిన గొప్ప పోరాటం అల్లూరి సీతారామరాజు మంత్రి నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 4

భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో బ్రిటీష్ వారికి సింహస్వప్నంగా నిలిచిన గొప్ప పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు. మన్యంలో పోరాట వీరులను తీర్చిదిద్ది.. బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నా ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం పునరంకితం అవుదాం.

# తెలంగాణలో 13 రాజకీయ పార్టీలకు ఈసీ షాక్.




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

హైదరాబాద్రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది గత ఆరు సంవత్సరాలుగా ఏ ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను రాజకీయ పార్టీల జాబితాల నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మీ పార్టీల పేరును రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలంటూతెలంగాణలోని 13 పొలిటికల్ పార్టీలకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో చర్యలు తీసుకునేందుకు ఈ 13 పార్టీలకు నోటీసులు ఇవ్వాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది. పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు సంబంధిత పార్టీని జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీ లోపు సమర్పించాలని ఆదేశించింది. జిల్లా అధికారుల నుంచి వచ్చే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు:

1. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్)
2. తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్)
3. తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్)
4. యువ పార్టీ (హైదరాబాద్)
5. బహుజన సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే) (మేడ్చల్ మల్కాజిగిరి)
6. తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి)
7. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ(రంగారెడ్డి)
8. జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)
9. యువ తెలంగాణ పార్టీ(రంగారెడ్డి)
10. తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)
11. తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ
(పార్టీ కార్యాలయం ఉన్న జిల్లా హన్మకొండ)
12. ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్)
13. జాగో పార్టీ (హైదరాబాద్)

# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

కాకినాడ ప్రతినిధి : విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. కాకినాడలోని జెఎన్‌టియుకె 11వ స్నాతకోత్సవం యూనివర్సిటీ అలూమినీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగింది. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ స్నాతకోత్సవానికి అమెరికాలోని బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ ప్రదానం చేశారు. అనంతరం ముఖ్యఅతిథి కోట సుబ్రహ్మణ్యం మాట్లాడారు. సాంకేతిక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అగుమెంటెడ్ రియాల్టీలపై దృష్టి పెట్టాలన్నారు. స్టార్టప్‌ల కోసం ఏర్పాటయ్యే ఇంక్యుబేషన్ సెల్స్ విశిష్టతను వివరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్, ఎఐ, ఐఒటి, ఇ-మొబిలిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్, రోబోటిక్స్, బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ, పరిశోధన, సరికొత్త బోధనా పద్ధతులతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఏర్పర్చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

**-వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన**
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**






జిన్నారం: జూలై 4 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడారంగంపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి పాఠశాలలో మైదానాలను ఏర్పాటు చేస్తూ వివిధ క్రీడలకు సంబంధించిన కోర్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై వేలాది రూపాయలు ఖర్చు చేస్తోందని.. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న లక్ష్యంతో చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బాల వికాస్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, నవనీత్ రెడ్డి, రవీందర్, పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కొత్త న్యాయమూర్తులు

**తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు**
**సుప్రీంకోర్టు కొలీజయం నుంచి కీలక సిఫారసులు**
**ఏపీ హైకోర్టుకు తుహిన్ కుమార్ పేరు ప్రతిపాదన**
**తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీల పేర్లు ఖరారు**
**జూన్ 2న సమావేశంలో కొలీజయం నిర్ణయం**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులలో కొత్త న్యాయమూర్తుల నియామకానికి మార్గం సుగమమైంది. ఇరు రాష్ట్రాల హైకోర్టులకు కలిపి మొత్తం ఐదుగురు కొత్త జడ్జీల పేర్లను సుప్రీంకోర్టు కొలీజయం సిఫారసు చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజయం కీలక నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే, తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను కొలీజయం ప్రతిపాదించింది. వీరిలో సుద్దాల చలపతిరావు, గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహిద్దీన్ ఉన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ పేరును సిఫారసు చేయడం జరిగింది. జూన్ 2వ తేదీన జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు




కొలీజయం ఈ ఐదుగురి పేర్లను ఖరారు చేసి, వారి నియామకం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపింది. కేంద్రం ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులతో వీరి నియామకాలు అధికారికంగా ఖరారు కానున్నాయి.

# అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది రాజ్‌నాథ్ సింగ్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 4

అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని వెల్లడి పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి అల్లూరి పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. "భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ




జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు. "బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.

# కుంభకోణాల ఊబిలో వైద్య విద్య

ముంబయి : దేశంలో వైద్య విద్యారంగం కుంభకోణాల ఊబిలో చిక్కుకుపోయింది. విశ్వవిద్యాలయాల గ్రాంటు కమిషన్ (యుజిసి), జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) మాజీ ఛైర్మన్ల మొదలు వివిధ ప్రాంతాల్లోని వైద్య విద్యా కళశాలల్లో సిబ్బంది వరకు సర్వత్రా అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) దర్యాప్తులో వెలుగుచూడటం ఆందోళన రేకెత్తిస్తోంది. విద్యా రంగ ప్రయివేటీకరణను విచ్చలవిడిగా అమల్జేసిన ఫలితంగా నకిలీ సిబ్బంది, బూటకపు డిగ్రీలు వైద్య విద్యా రంగం సర్వం అక్రమాలే దర్శనమిస్తున్నాయి. దేశ వైద్య విద్య రంగంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, అనేక అక్రమాలు తమ దర్యాప్తులో వెలుగులోకి వచ్చాయని సిబిఐ పేర్కొంది. ఈ కుంభకోణంతో సంబంధమున్న పలువురు సీనియర్ అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అనధికారికంగా రహస్య సమాచారాన్ని పంచుకోవడం, చట్టబద్ధమైన తనిఖీ ప్రక్రియలను తారుమారు చేయడం, తమకిష్టమైన ప్రైవేటు సంస్థలకు అనకూలంగా పనులు జరిగేలా చూసేందుకు విచ్చలవిడిగా ముడుపులు అందచేయడం వంటివి ఈ కుంభకోణంలో చోటు చేసుకున్నాయని సిబిఐ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ అవినీతి కుంభకోణం చాలా లోతైన నేరపూరితమైన కుట్రతో కూడినదని తెలిపారు. ఇందులో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఎఫ్‌డబ్ల్యు) సీనియర్ అధికారులు, జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి), దేశవ్యాప్తంగా పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల ప్రతినిధులు,




యుజిసి మాజీ చైర్మన్‌లకు సంబంధముందని చెప్పారు.

అవినీతి నిరోధక చట్టంలోని 7,8,9,10,12 సెక్షన్ల కింద, భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 61(2) కింద సిబిఐ కేసు నమోదు చేసింది. దేశవ్యాప్తంగా డజన్ల సంఖ్యలో ప్రభుత్వ అధికారులు, ప్రైవేటు వ్యక్తులు, పారిశ్రామికాధిపతులు ఈ దర్యాప్తులో చిక్కుకున్నారు. ముడుపుల నుండి క్రిమినల్ కుట్ర వరకు అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించడం, ఫోర్జరీ సంతకాలు ఇలా పలు అభియోగాలు వారిపై నమోదయ్యాయి.

చట్టవిరుద్ధంగా అందుబాటులోకి మెడికల్ కాలేజీల తనిఖీల వివరాలున్యూఢిల్లీలో కొంతమంది ప్రభుత్వ అధికారుల బృందం మెడికల్ కాలేజీలకు సంబంధించిన తనిఖీలు, గుర్తింపు, పునరుద్ధరణ ప్రక్రియలకు సంబంధించిన విశ్వసనీయమైన, రహస్యమైన ఫైళ్ళను చట్టవిరుద్ధంగా అందుబాటులోకి తీసుకురావడానికి వెసులుబాటు కల్పించిందని సిబిఐ వెల్లడించింది.

# ఏపీలో జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 4**

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశం ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు మంత్రులు అనగాని, పార్థసారథి, నారాయణలతో ఉపసంఘం ఏర్పాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుపై త్వరలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి... సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపు



**కరీంనగర్, నివాస్ న్యూస్ జూలై 4**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నేడు శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచు, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ కార్యకర్తలు శక్తివంచనలేకుండా కృషి చేయాలని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, ప్రజల మధ్య ఉండి పని చేసినప్పుడే గుర్తింపు ఉంటుందని, సిపిఐ నుండి ప్రజా ప్రతినిధులు ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా అందరికీ సంక్షేమ పథకాలు అందాలని, స్థానిక సంస్థలకు విధులు నిధులు చెందాలాంటె, క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు ఉంటేనే గ్రామీణ, పట్టణ పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం మూలంగా అభివృద్ధి కుంటుపడిపోయిందని, కేంద్రం నుంచి వచ్చే నిధులు రావడంలేదని తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెంకటరెడ్డి సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతోమంది అమాయకమైన ఆదివాసీలను, ప్రజల కోసం పనిచేసే మావోయిస్టులను హతమారుస్తుందని, మావోయిస్టులతో చర్చలు జరపాలని ఇప్పటికే అనేకసార్లు వారు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా క్రూరంగా వ్యవహరిస్తుందని, మేధావులను, ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ... జిల్లాలో పార్టీని, ప్రజాసంఘాలను, బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో వార్డుమెంబర్ నుండి జిల్లా పరిషత్ సభ్యుల వరకు అలాగే పట్టణ, నగర ప్రాంతాల్లో కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేయాలని అందుకు తగిన కార్యాచరణ ఇప్పటినుండే రూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎంతోమంది నిరుపేదలు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వెంకటస్వామి కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పోనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, అందె స్వామి, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లవ్వతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

# విజయవాడ వెస్ట్ బైపాస్‌కు రంగా పేరు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : విజయవాడ పశ్చిమ బైపాస్‌కు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రంగా 78వ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. పేదల పక్షపాతి, వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన నాయకులు రంగా అని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాజ టోల్ గేట్ నుంచి చిన అవుటుపల్లి వరకూ 47.8 కిలీమీటర్లు నిడివి ఉన్న రహదారికి మోహనరంగా పేరు పెట్టాలని గతంలో కూడా కూటమి ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

కో-ఆర్డినేటర్ల నియామకం

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అన్ని నియోజకవర్గాలకు కో-ఆర్డినేటర్లను నియమిస్తున్నట్లు ఆ పార్టీ వెల్లడించింది. తాజాగా పది నియోజకవర్గాలకు కో-ఆర్డినేటర్లను నియమిస్తూ పిసిసి అధ్యక్షులు షర్మిల ఆదేశాలిచ్చారు.

# ముఖ్యమంత్రి పదవిపై డీకే శివకుమార్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 4**

నా ప్రార్థనలకు సమాధానం లభించి తీరుతుందన్న డీకే త్వరలో డీకే ముఖ్యమంత్రి అంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యల నేపథ్యంలో కలకలం ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానన్న సిద్ధరామయ్య ప్రస్తుతానికి అధిష్ఠానం ఆదేశాలను పాటిస్తానని శివకుమార్ స్పష్టీకరణ కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న చర్చకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన తాజా వ్యాఖ్యలతో మరోసారి ఆజ్యం పోశారు. ముఖ్యమంత్రి కావాలన్న తన బలమైన కోరిక ఏదో ఒక రోజు నెరవేరుతుందన్న నమ్మకాన్ని ఆయన పరోక్షంగా వ్యక్తం చేశారు. ఆయన రాజకీయ ఆశయాలపై మీడియా ప్రశ్నించగా తెలివిగా స్పందించారు. ప్రయత్నాలు ఫలించకపోయినా నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరకకుండా పోదు అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుతం రాజకీయాలు చర్చించే సమయం కాదని, రాష్ట్ర శ్రేయస్సే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తమకు నాయకుడని, అధిష్ఠానం సూచనల మేరకే పనిచేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ మరో రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని చెప్పడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ ఊహాగానాలకు తెరదిస్తూ ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. గతంలో కూడా ముఖ్యమంత్రికి మద్దతుగా నిలవడం తప్ప తనకు మరో మార్గం లేదని, అధిష్ఠానం ఏది చెబితే అది చేస్తానని డీకే శివకుమార్ పేర్కొన్నారు.

# జులై 7 తారీకు నాడు చలో ములుగు



**ములుగు నివాస్ న్యూస్ జూలై 4**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చిన యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ నాడు నాగయ్య గారు, నేడు రమేష్ గారి మరణానికి పూర్తి బాధ్యత బి ఆర్ ఎస్ పార్టీ దే 10 ఏళ్ల టిఆర్ఎస్ / బీఆర్ఎస్ పాలనలో ములుగు నియోజకవర్గానికి చేసిందేమిటి ములుగు జిల్లాను దొంగల దోచుకుతున్న టిఆర్ఎస్ నాయకులు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు తాడ్వాయి విలేకరిని కొట్టిన నాయకులపై విచారణ జరిపించి కేసులు నమోదు నమోదు చేయించడం జరిగింది మహా టీవీ యాజమాన్యంపై దాడి చేసిన టిఆర్ఎస్ నాయకులను టిఆర్ఎస్ పార్టీ ఏం చేశారో ప్రజలకు వివరించాలి గతంలో నేరెళ్లలో దళితులను కొట్టి చంపించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది మంథని నియోజకవర్గంలో అడ్వకేట్లర్లను పట్టపగలే టిఆర్ఎస్ పార్టీ నేత అనుచరులు చంపిన దుర్మార్గమైన చర్య బీఆర్ఎస్ పార్టీది గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలలో లక్షల రూపాయలు వసూలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం సొంత పార్టీ నాయకులను ఆత్మహత్యలకు ప్రేరేపించేది టిఆర్ఎస్ పార్టీ నాయకులు 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం అభివృద్ధి చేశారు ఏడాది కాంగ్రెస్ పార్టీ పాలనా లో మేము ఎం చేశామో చర్చ పార్టీ నాయకులు సిద్ధమా పేదోని సొంత ఇంటి కళ ను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం పైన విమర్శ చేయడం పార్టీ కీ తగదు రాష్ట్ర0 లోని 119 నియోజకవర్గలలో ఒక్కో నియోజకవర్గం కు 3500 ఇండ్లను కేటాయిస్తే ఒక్క ములుగు నియోజకవర్గం కీ మంత్రి సీతక్క గారి చొరవ తో 6,000 వేల ఇండ్ల మంజూరు చేయడం జరిగింది ఇయ్యాలా 20,000 వేల ఇండ్లను మంజూరు చేయాలి అని అంటున్న కాకులమర్రి లక్ష్మన్ గారు మీ పదేండ్ల పాలనా లో ములుగు నియోజకవర్గం కు ఎన్ని ఇండ్ల ను ఇచ్చారో తెచ్చారో మీరే జిల్లా ప్రజలకు చెప్పాలి.. ఇండ్లను వద్దు అని అంటున్న గతం లో రాష్ట్ర రెడ్కో చైర్మన్ గా చేసిన సతీష్ అస్సలు మీరు జిల్లా లో ఏదైనా అభివృద్ధి కార్యక్రమం కొరకు ఎం చేశారో తెలియని పరిస్థితి నాడు జడ్పీ చైర్మన్ గా వున్నా ఆమె జిల్లా లో ఏ అభివృద్ధి కార్యక్రమం చేశారో చెప్పాలి అస్సలు జడ్పీటీసీ గా గెలిసిన తాడ్వాయి మండలం లో సొంత ఊరు లో తట్టేడు మట్టి పోసిన దాకాలు ఉన్నాయా ములుగు నియోజకవర్గ ప్రజలారా మీరు ఆలోచించండి ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్

# పోలీసులు అకారణంగా కొట్టారు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మార్కాపురం రూరల్ : విఐపి పాస్ ఉన్న తనను అకారణంగా పోలీసులు కొట్టడం దారుణమని, తనపై దాడి చేసిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రిత్విక్‌రెడ్డి గేట్ వన్ వద్ద నిరసనకు దిగాడు. వివరాల్లోకెళ్తే.. మార్కాపురం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో పశ్చిమ ప్రకాశంలో జల జీవన్ మిషన్ పథకం కింద రూ.1,290 కోట్ల నిధులతో తాగునీటి సరఫరా పథకానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు.

# కంపెనీల నకిలీ విత్తనాల మోసం...! కలెక్టర్ హామీ ఇచ్చిన న్యాయం శూన్యం...!







**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూలై 4:**

2025 ఏప్రిల్ 5న నూగూరు వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామంలో జరిగిన పబ్లిక్ మీటింగ్‌లో, నేషనల్ ఎస్‌టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ పర్యటనలో, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, పీవో ఐటిడీఏ, తహసిల్దార్ సహా పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లాలో నకిలీ మొక్కజొన్న విత్తనాల మోసం వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు రూ. 90,000 నష్టపరిహారం చెల్లిస్తామని కలెక్టర్ బహిరంగంగా హామీ ఇచ్చారు. అయితే మాటలున్నా న్యాయం లేదు. హామీ ఉంది హస్తం లేదు..! ఇప్పటికీ రైతులకు నష్టపరిహారం అందని వాస్తవం: అది మాటే కానీ ఇప్పటి వరకు ఒక రైతుకైనా నష్టపరిహారం చెల్లించలేదు. ఇన్స్యూరెన్స్ డబ్బులు విడుదల చేయలేదు. రైతులు తీవ్రంగా నష్టపోయి, అప్పుల్లో కూరుకుపోయిన పరిస్థితిలో ఉన్నారు. నకిలీ విత్తనాల కంపెనీలు, వాటి దళారీలు, బ్రోకర్లు మాత్రం చేతులు కడుక్కుంటూ బయట తిరుగుతుండటం గమనార్హం.

పీడీ యాక్ట్ హామీ కూడా గాలిలో కలిసిపోయిందా..?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు నకిలీ విత్తనాల మాఫియాపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్కరిపై కూడా ఆ చట్టం ప్రకారం కేసు నమోదు కాలేదు. ఈ నేపథ్యంలో, ప్రజలు "ప్రకటనలు తళుక్కున కనిపిస్తున్నా చర్యలు మాత్రం దడదడలాడుతున్నాయి" అనే వాదన చేస్తున్నారు.

రైతుల గొంతుక న్యాయం కావాలి – హామీలు కాదు..!

చిరుతపల్లి గ్రామంలోని బాధిత రైతులు మరియు స్థానికులు, బహుళజాతీయ కంపెనీల మోసపూరిత వ్యాపారాలను ఎదురిస్తూ, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. "కలెక్టర్ హామీ ఇచ్చిన నష్టపరిహారం మా ఖాతాల్లో ఎందుకు పడలేదు?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

బీజేపీ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి:

సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి, ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన దిశానిర్దేశాలను అమలు చేయాలని, బాధిత రైతులకు త్వరిత న్యాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

"రైతులకు న్యాయం చేయకపోతే, ఈ వ్యవహారం పై సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం ( పిల్) దాఖలు చేస్తామని కూడా హెచ్చరించారు.

నకిలీ విత్తనాల మాఫియా వ్యవసాయాన్ని మట్టికరిపిస్తోంది.

వారి చేతిలో నష్టపోయిన రైతులకు పట్టుమని రూ. 90 వేలు కూడా ఇవ్వలేని పాలన ఎంతటి బాధాకరమో చరిత్రే చెప్పాలి. హామీలు కాదు న్యాయం చేయండి. ప్రచారం కాదు పరిహారం ఇవ్వండి. రైతుల కన్నీళ్లపై రాజకీయాలు ఆపండి..! ఇప్పటికైనా కలెక్టర్ , రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బాధిత రైతులకు న్యాయం చేస్తే తప్ప, ఈ మోసం మచ్చలేని ముద్రగా మిగిలిపోతుంది..! రైతు ఒళ్లు వంగితే దేశ భవిష్యత్తు నిలవదు నకిలీ విత్తనాల మాఫియాను ఎదిరించండి రైతు గౌరవాన్ని రక్షించండి!

# మంత్రులు, మెజార్టీ ఎమ్మెల్యేల డుమ్మా



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : మూడు నెలలకు ఒకసారి జరిగే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఉమ్మడి జిల్లాకు చెందిన కేంద్ర మంత్రి సహా ముగ్గురు రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు, ఒక రాజ్యసభ సభ్యులు గైర్హాజరయ్యారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి రాలేదు. ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాదు, ప్రభుత్వ చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, దూళిపాళ్ల నరేంద్ర, జూలకంటి బ్రహ్మారెడ్డి, నక్కా ఆనందబాబు, బాష్యం ప్రవీణ్ మాత్రమే హాజరయ్యారు. జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యుల ప్రశ్నలకు ప్రభుత్వం తరుపున తగిన సమాధానం చెప్పేవారు కరువుయ్యారు. ఎక్కువ ప్రశ్నలకు నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు సమాధానం చెప్పారు. అన్నదాత సుఖీభవ గతేడాది ఇవ్వలేదని, ఈ ఏడాది ఎప్పుడు ఇస్తారన్న జెడ్‌పిటిసిల ప్రశ్నకు ఎవ్వరూ స్పష్టమైన సమాధానం చెప్ప లేకపోయారు. కేంద్ర ప్రభు త్వం ఇచ్చే పిఎం కిసాన్ నిధులతో కలిపి మూడు విడతలుగా ఇస్తామని ఎంపి శ్రీకృష్ణదేవరాయులు చెప్పారు. మొదటి విడత సాయం ఈనెలాఖరులోగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయ న్నారు. గతేడాది పెట్టుబడి సాయం కూడా కలిపి ఇస్తారా అని కో-ఆప్షన్ సభ్యుడు షేక్ అష్మిన్ ప్రశ్నించగా ఈ ఏడాది నుంచి అన్ని పథకాలు అమలులోకి వస్తాయని జి.వి.ఆంజనేయులు అన్నారు. వరికపూడిసెల ఎత్తి పోతల పనులను వెంటనే ప్రారంభించాలని రొంపిచర్ల జెడ్‌పిటిసి పి.ఓబులరెడ్డి కోరారు. అటవీశాఖకు ప్రభుత్వం నుంచి రూ.14.80 కోట్లు చెల్లించాల్సి ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఈ పథకం జాప్యానికి నిధుల కొరత కారణమని, ఈ ఏడాది పనులు ప్రారంభి స్తామని ఎంపి శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. దీనికి కేంద్రం సాయం కోరాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం సూచించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం నేపథ్యంలో నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికా రులను జి.వి.ఆంజనేయులు కోరారు. బనకచర్ల ప్రాజెక్టు పేరుతో బొల్లాపల్లి మండలంలో కొన్ని గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రయత్నిస్తున్నారని, వారి పరిస్థితి ఏమిటని బొల్లాపల్లి జెడ్‌పిటిసి మాడవత్ లక్ష్మీబాయి ప్రశ్నించగా వారికి మెరుగైన పునరావాసం కల్పిస్తామని జి.వి.ఆంజనేయులు సమాధానమిచ్చారు. మిర్చి ధరలు తగ్గిపోవడంపై పలువురు సభ్యులు ప్రశ్నించగా అంతర్జాతీయ కారణాలను చెప్పారు. అయితే మిర్చి రైతుల విషయంలో వ్యాపారులు మోసం చేశారని పలువురు సభ్యులు విమర్శించారు. ఆర్డర్లు లేవని చెబుతూనే ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పత్తి, మిర్చి రైతులకు పెట్టుబడి భారీగా పెరిగిందని దీనిని నిరోధించేందుకు రైతులకు వ్యవసాయ శాఖ సాయం చేయడం లేదని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. కొన్నేళ్లుగా మిర్చిపై నల్లతామర, పత్తిపై గులాబి పురుగులు వస్తుంటే వాటి నివారణకు శాస్త్రవేత్తలు ఏం చేశారని ప్రశ్నించారు. పురుగు మందులు అధికంగా వాడటం వల్ల మిర్చి ఇతర దేశాల్లో కొనుగోలు చేయడం లేదని, ఇటీవల చైనా నుంచి కంటైనర్లు తిరిగి వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. రూ.లక్షలు జీతాలు తీసుకునే వ్యవసాయ, ఉ ద్యాన శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు తెగుళ్ల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. వ్యాపారులకు ఉన్న అర్డర్లు మేరకు రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎత్తిపోతల పథకాలపై చర్చలో మర్రి రాజశేఖర్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తదితరులు మాట్లాడుతూ 90 శాతం పథకాలు మూలన పడ్డాయన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిధులు మంజూరు చేస్తే నిర్వహణలో ఇబ్బందులు ఉండవన్నారు. రైతులతో కమిటీలు పునరుద్ధరించి వాటి నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. ఎవరు అధికారంలో ఉంటే వారు అదనపు వసూళ్లు చేస్తున్నారని, రాజకీయ ప్రమేయంతో మైనర్ ఇరిగేషన్ పథకాలన్నీ దెబ్బతిన్నాయని విమర్శించారు. జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఎత్తిపోతల పథకాలు నిర్వహణపై ఇరిగేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో చర్చించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించాలని ఎంపి కోరారు. ఎత్తిపోతల పథకాలకు కేంద్రం కేటాయించిన రూ.300 కోట్లను ఉ పయోగించుకోవాలన్నారు. అమరావతిలో అనధికారిక లే అవుట్లు ఎక్కువగా ఉన్నాయని ఎంపిపి మేకల హనుమంతరావు ఫిర్యాదు చేయగా పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సమాధానమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని అనాధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారికి అదేశాలిచ్చామని చెప్పారు.కల్తీ విత్తనాల బెడద లేకుండా చూడాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం కోరారు. ఇప్పటికే విత్తనాలు మార్కెట్‌లోకి వచ్చాయని జెడ్‌పిటిసి ఓబులరెడ్డి అన్నారు.